# ★ ప్రకృతి మాయ

— కొత్తపల్లి నరసింహరావు.

అప్పుడే నాలుగున్నరఅయింది. ప్యాసింజరుకు టైమయిపోయిందనుకుంటూ, గబ గబా ముఖం కడుక్కొని బట్టలేసుకొని త్వరగా బయలుదేరా స్టేషనుకి ఆరోజే మాబావగారు వస్తానని ఉత్తరం వ్రాశారు అదే అతను మొదటిసారి రావటం, నేను వెళ్లడం ఆలస్యంఅయితే అతనెక్కడగాభ రాపడతాడో అని గబగబా స్టేషను చేరుకున్నాను వెళ్ళడమే తడవుగా గుప్‌గుప్ మని పొగలుక్రక్కు కుంటూ వచ్చి ఆగింది ప్లాటుఫారంమీద ఈకొన నుండి, ఆకొనవరకూ చూశా. కాని అతడు అగు పడలేదు. ఏమో యెందుకురాలేదో అని ఆలో చించుకుంటూ యిటూ అటూ పచారీ చేస్తున్నాను,

అంతట్లోకే దట్టంగా మేఘాలు కమ్మాయి పెద్దవర్షం వచ్చింది దాంతో నేను కేటరింగు వరండాలోకి పోయి నిలబడ్డాను అలా నిలబడి చూస్తూవుంటె నాదృష్టిపథంలో ఒక పెట్టెపడింది అది రెండవతరగతి పెట్టె. అందులో ముగ్గురు సూటువాలాలు వున్నారు. అందులో ఒక సెమీ సూటువాలా తనతడిసిన బట్టలు, జోడు చేతిలో లెదర్ బేగ్ వేపు చూసి మురిసిపోతున్నాడు. అత నిని చూస్తూవుంటె నాకు వింతఆలోచనల బయలు దేరాయి.

నేనలా గోడకు ఘటం చేరవేసి వాని మురియు టకు కారణం ఏమయివుంటుందని ఏదో ఆలోచన పరంపరలో మునిగితేలుతూ వచ్చాను. అంతలో నాప్రక్క పకపకలు వినబడ్డాయి వెంటనే నా దృష్టి మరల్చి ఆ పకపకలవైపు చూశా. పాపం, అది వొక పేడపురుగు. వెల్లకిలాపడి గిలగిల తన్నుకొంటూవుంది యెంత ప్రయత్నించినా లేవలేక పడుతూవుంది దాని ప్రయత్నాలు చూచి వారు సంతోషిస్తూవున్నారు. పాపం దానిని యెవ రైన సమంగా పెట్టరేమని నామనస్సులో ఆవేదన కలిగింది. కాని దానిని సమం చేయడానికి నా మనస్సు వెనక్కు వెనక్కు లాగతూంది లజ్జ కూడ కలుగుతూంది నా మనస్సులో యెడతెగని వూహలు ఆదర్శాలు బయలుదేరుతున్నాయి, కాని కార్యరూపేణ రావటంలేదు, ఇంతలో రైయని గాలివీసింది అందరూ ఫక్‌మన్నారు. మళ్ళా తుళ్లిపడి చూద్దును అది బోర్లాపడి, విజయం పొందిన సిపాయిలా మావేపే వస్తూవుంది. చూశారా. ప్రకృతి యెంతదయో, ఓ పిరికిపంద లారా, దయాహీనులారా, ఒక జీవి బాధపడుతూ వుంటే చూచి ఆనందిస్తూయున్నారా? ఓ మానవ రాక్షసులారా నాగరికులం అని గర్వించే అనాగ రికులారా, మీకు హృదయం, భూతదయ లేవు.

భూతదయకాలవాలమైన, యీ హిందూదేశంలో పుట్టి, నాగరికప్రపంచంలో పడి పరదేశ కరవాలానికి మెడలు సాచి చాచి, బైటపడ్డ మీకు దయ నశించింది. అని అంటూవుందాఅని అనిపించింది ఆనడకవాటం చూస్తూవుంటే.

ఇంతలోకి ట్రయిను కూసింది. అంతలోకే ఆ సెమీసూటువాలా గుడ్‌బై చెప్పి, ఆవర్షంలో తడుసుకుంటూ మేం వున్న వేపుకేవచ్చి నిలుచున్నాడు. చిరునవ్వు ముఖంతో, ఇంతలో ట్రయిను కదిలింది వానమాత్రం తగ్గినట్టూతగ్గి మళ్ళా హెచ్చిపోయింది. ఆ సెమీసూటువాలా మా ముందు పచారీచేస్తూ పాపం ఆ పేదపురుగును బూటుకాలితో ఫుట్‌బాల్‌లాగు తన్నాడు వర్షం నీళ్ళలోకి. అలా తన్ని మావేపు గొప్పగాచూస్తూ ఒక మూల నిలుచున్నాడు- నావొళ్లు మండింది- వానిముఖం చూట్టానికి రోత- అసహ్యంకలిగింది గొప్పవారి మనస్సులు యింతేకాబోసు అనుకొంటూ విలుచున్నా- పాపం అది నీటిలోగిలగిల తన్నుకుంటూయుంది- నామనసు చివుక్‌మంది- వొళ్ళంతా తేళ్లు, జెఱ్ఱిలు ప్రాకినట్టయింది. రోమాలు నిక్కబొడిచాయి- గుండెవేగం కొట్టుకొంటూంది- మరి అక్కడ నిలవలేకపోయాను, వెంటనేవెళ్ళి ఆపురుగును తీసి గచ్చుపై వేసి ఒక మూలకుపోయి విలుచున్నాను- తప్పుచేసినలాగును అంతా నావేపు చూశారు- నాకొళ్లు చచ్చినట్లయింది- యింతలో వర్షం తగ్గింది- ఆసెమీసూటువాలా గబగబా వెళ్లిపోయాడు పాలిన ముఖంతో- చూశారా మానవులలో యెలాంటివారున్నారో- ఇతరుల సహాయం లేకపోయినా- తమ స్వశక్తిపైన ప్రకృతిపైనా ఆధారపడి. సుఖంగా వుండేవారిని మొదలంటకూల్చినా పొట్లు చూచి ఆనందిస్తుంది ప్రాణికోటి. ఆలాటివానికే గౌరవంచేసి సంఘంలో ఆదిస్తానం యిచ్చిపోగుడుతుంది గుడ్డిప్రజాలోకం- ఇలా ఆలోచించుకుంటూ బరువైన గుండెతో యిల్లుచేరా- అయినా నా మనసులో- ప్రకృతికి ప్రాణులపైదయ వున్నా సాధారణంగా ప్రాణులికి, ప్రాణులపై దయవుండదేమిటా అని అనుకుంటూ, మళ్ళా సముదాయించుకున్నాను, యిది ప్రకృతిమాయకదా అని- .

——0——

## 'మేష్టరు' గారి షష్టిపూర్తి

★

శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారి షష్టిపూర్తి మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగిందని పత్రికలలో చదివి మేము సంతోషిస్తున్నాం. విజయనగరంలో వీరికి మేష్టరుగారనే ప్రసిద్ధి ఎన్నోపర్యాయములు వీరు విజయనగర పురపాలక సంఘాధ్యక్ష పదవిని సామర్థ్యంతో అలంకరించినవారు. ప్రస్తుతము మద్రాసు శాసనసభలో సభ్యులు. వీరితో వొక్కసారి పరిచయం స్నేహంగానూ, అస్నేహమే దృఢాను బంధంగానూ మారుతుందంటే వారి హృదయవైశాల్య మెంతటిదో వేరేచెప్పనక్కరలేదు ఇంకొక షష్టిపూర్తికూడా వీరికి జరగాలన్న కళా వెంకటరావుగారి శుభకాంక్షకు మేము "తధాస్తు" అంటున్నాము.